

# మనం

చిత్తూరు | తిరుపతి

4 పేజీలు

ఆదివారం 23, మార్చి 2025








### కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో

# కోలాహలంగా సాంప్రదాయ దినోత్సవం (ఎత్నిక్ డే)

కుప్పం మార్చి22మనం న్యూస్: భారతీయ సంస్కృతి సంప్రదాయాల విలువను నేటి తరానికి తెలియజేయాలనే ఉద్దేశంతో కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో 22మార్చ్ 2025 న సాంప్రదాయ దినోత్సవం (ఎత్నిక్ డే) ను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి బిసి ఎన్ విద్యాసంస్థలఅధినేత బి సినాగరాజ్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ దినోత్సవం అనేదిసంస్కృతులు మరియు సంప్రదాయాల వైవిధ్యం కోసం జరుపుకునే రోజు అని. ఇది యువ తరానికి వారి స్వంత సంస్కృతిమరియు చరిత్ర పట్ల ప్రేమ మరియు గౌరవాన్ని పునరుద్ధరించడానికి వీలు కల్పిస్తుంది అని తెలిపారు . మన దేశం లోనివిభిన్న జాతులను ప్రతిబింబించేలా అనేక దృక్పథాలు, జీవనశైలి మరియు సంప్రదాయాలను కలిపి ఉంచే భిన్నత్వంలోఏకత్వాన్ని వ్యక్తీకరించడానికి ఇది ఒక సందర్భమని తెలిపారు. కళాశాల వైస్ చైర్మన్ డా ఎన్ సునీల్ రాజ్ మాట్లాడుతూ ఎత్నిక్ డే వివిధ ప్రాంతాల చారిత్రక వారసత్వం, నాగరికత, కళలు మరియు సంస్కృతిపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి మరియు వాటిని పరిరక్షించడానికి మరియు వారి సాంప్రదాయ మరియు సాంస్కృతిక మూలాలతో తిరిగి అనుసంధానించడానికి సహాయపడుతుందిని, అనాదిగా ఆచరించి,చివరికి మరచిపోయిన ఆచారాలు ఈ రోజున స్నేహితులతోకలసి పంచుకోవడానికి కలిగిన సందర్భమని తెలిపారు .రోజూ కళాశాలకు ఆధునిక దుస్తుల్లో వచ్చే విద్యార్థిని విద్యార్థినులు, ఈ రోజు సంప్రదాయ దుస్తులు ధరించి వచ్చారు. విద్యార్థిని విద్యార్థులందరూ విభిన్న సంస్కృతులు ప్రతిబింబించేలా వస్త్రధారణతో కనువిందు చేశారు. విద్యార్థులులుంగీలు, పంచెలతో అలరించగా, విద్యార్థినులు చీరకట్టుతో ఆకట్టుకున్నారు. ఈ వేడుకలో మెహిందీ, వంటలు, రంగవల్లిపోటీలు నిర్వహించారు. అందరూ ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన క్యాట్వాక్, నృత్యాలు, ఫోటో సెషన్లు, సెల్ఫీలతో కళాశాల ప్రాంగణం అంతా కోలాహలంగా మారింది. ఈ కార్య క్రమములో కళాశాల సీఈఓ ఎన్ సాగర్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ డా .భాస్కరన్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొన్నారు.





## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని

# కలిసిన తిరుమల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు

తిరుమల,మార్చి 22, మనం న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం కుటుంబ సభ్యులతో కలిసి శనివారం తిరుమలకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావును తిరుమల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుద్దాల రాజు యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి ఆత్మీయ స్వాగతం పలికి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం తిరుమలలో స్థానికుల సమస్యలను మరియు పార్టీ కార్యకర్తల సమస్యల గురించి వారికి వివరించారు. ఇదే సమస్యపై శుక్రవారం రోజున శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతి పత్రాన్ని కూడ అందించామని తెలియజేశారు. కావున తమరు కూడ ఈ విషయం గురించి ముఖ్యమంత్రితో చర్చించి తిరుమల స్థానికులకు, పార్టీ కార్యకర్తలకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి డబ్ల్యూ. కే శివ షణ్ముగం, కమిటీ సభ్యులు మరియు కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు



# యంత్రాలతో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య పనులు

**కమిషనర్ ఎన్.మౌర్య**

నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టేందుకు యంత్రాలను వినియోగిస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. శనివారం ఉదయం ఒకటవ వార్డులోని తిరుమల రెడ్డి నగర్, గోదాదేవి మార్గం తదితర ప్రాంతాల్లో హెల్త్ , ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి నూతనంగా కొనుగోలు చేసిన స్విపింగ్ యంత్రాలతో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టేందుకు రెండు స్వీపింగ్ యంత్రాలు కొనుగోలు చేశామని అన్నారు. గ్యాస్ తో నడిచే మూడు ఆటోలను ఏజి అండ్ పి సంస్థ విరాళంగా ఇచ్చారని అన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు తదితర ప్రాంతాల్లో స్వీపింగ్ యంత్రాల ద్వారా త్వరగా స్వీప్ చేయాలని అన్నారు. అలాగే ప్రతి రోజూ ఇంటింటికీ చెత్త వాహనం వెళ్లేలా ప్రత్యేక అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. కాలువల్లో, రోడ్లపైన చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. డ్రైనేజీ కాలువల్లో చెత్త నిలిచిపోకుండా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి మహాపాత్ర, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, డి.ఈ.రమణ, మధు, ఏసిపి మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు , శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.









# క్షతగాత్రులను మాజీ డిప్యూటీ సీఎం పరామర్శ

ఎస్ఆర్ పురం మార్చి 22 (మనం న్యూస్)... ఎస్ ఆర్ పురం మండలం లోని పొదలపల్లి క్రాస్ దగ్గర శుక్రవారం జరిగిన ట్రాక్టర్ బోల్తా పడిన రోడ్డు ప్రమాద ఘటన పై మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెదురు కుప్పం మండలం యనమలమంద గ్రామానికి చెందిన 30 మందికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి కె నారాయణ స్వామి చిత్తూర్ ప్రభుత్వ ఆసుపత్రులు క్షతగాత్రులను పరామర్శించారు. వేలూరు సిఎంసి ఉన్న మహిళ ఆరోగ్య పరిస్థితిని స్థానిక వైద్యులను అడిగి తెలుసుకున్నారు. తీవ్రంగా గాయపడిన మహిళలకు మేరుగైన చికిత్స అందించాలని సూచించారు. అదే విధంగా చిత్తూరు అపోల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి ఓదార్చారు. అక్కడ ఎజిఎం నరేష్ రెడ్డి తో మాజీ డిప్యూటీ సీఎం మాట్లాడి మరింత మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. తిరుపతి స్విమ్స్ ఎమర్జెన్సీ లో చికిత్స పొందుతున్న ముగ్గురు క్షతగాత్రులను ఫోన్ ద్వారా పరామర్శించారు. వైద్యం అందించాలని స్విమ్స్ డైరెక్టర్ ను కోరారు. డియం అండ్ హెచ్ ఓ సుధారాణి తో మాట్లాడి క్షతగాత్రులకు పూర్తి స్థాయిలో మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు గురవారెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## 4.76 కోట్లు పలికిన ఇందిరప్రియదర్శిని మార్కెట్

**కమిషనర్ ఎన్.మౌర్య**



తిరుపతి నగర పాలక సంస్థకు సంబంధించిన ఇందిరాప్రియదర్శిని కూరగాయల మార్కెట్ కు నిర్వహించిన వేలంలో 4.76 కోట్ల రూపాయలతో మోహన్ బాబు దక్కించుకున్నారని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 22 వ తేదీ ఉదయం 11 గంటలకు నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఇందులో ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ ను జి. ఎన్. మోహన్ బాబు 4,76,00,000 రూపాయలకు, రామచంద్ర గుంట కట్ట మార్కెట్ ను పి. యస్.మునిరాజ బాబు 2,34,000 రూపాయలకు, జంతు వధశాలను పి.యస్.మునిరాజ బాబు 4,00,000 రూపాయలకు, గాంధీ రోడ్డు, తిలక్ రోడ్డు, మాస్క్ రోడ్డు వగైరా తిలక్ రోడ్డు మార్టినల యందు హరే రామ హరే కృష్ణ గుడి రోడ్డు ఇరు ప్రక్కల, కపిల్ తీర్థం జంక్షన్ యందు పార్కింగ్ స్థలములను బి.విష్ణు వర్ధన్ 33,00,030 రూపాయలకు, శ్రీనివాసం ఏరియా ఎదురుగా భారతీ బస్ స్టాండ్ పార్కింగ్ స్థలమును యం.కె.సురేష్ కుమార్ 10,40,000 రూపాయలకు, జి.ఎన్. మరియు జి.యస్.పార్కింగ్ స్థలమును యం.కృష్ణమూర్తి 3,35,599 రూపాయలకు పాడి హెచ్చు పాటదారులుగా నిలిచారు. కాగా వినాయక సాగర్ పార్కుకు ముగ్గురు డిపాజిట్ చెల్లించగా, ఒకే సీల్డ్ టెండర్ వచ్చింది. డబ్బులు చెల్లించి బహిరంగ వేలంలో ఎవ్వరూ పాల్గొననందున, సీల్డ్ టెండర్ లో సంవత్సరానికి 18 లక్షల రూపాయలు కోట్ చేశారు. నగరపాలక సంస్థ నిర్ణయించిన అద్దె కంటే తక్కువ కావడంతో వాయిదా వేశారు. వినాయక సాగర్ పార్కులో "గేమ్ జోన్"ను, బొంతాలమ్మ గుడి వద్ద నిర్మించిన షాపింగ్ కాంప్లెక్సు రెండవ అంతస్తు హాలుకు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ (ఇందిరా మైదానము) కు వేలంలో ఎవ్వరూ పాల్గొనలేదు. నగరపాలక సంస్థ నియమ నిబంధనల మేరకు కాంట్రాక్టర్లు నడుచుకోవాలని కమిషనర్ ఎన్.మౌర్య సూచించారు. ఈ వేలం పాటలో డిప్యూటీ కమిషనర్ అమరాయ్య, రెవెన్యూ ఆఫీసర్స్ సేతుమాధవ్, రవి, తదితరులు ఉన్నారు.

## 9 గంటల నుండి 1 గంట వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ డా వెంకటేశ్వర్ ఎస్**



తిరుపతిటౌన్, మార్చి 22,మనం న్యూస్: ప్రతి సోమవారం జిల్లా కేంద్రం తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు మరియు రెవిన్యూ డివిజన్ , మండల కేంద్రాలలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈ నెల 24 వ తేదీ నుండి ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటవరకు ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ గారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా లో ఎండ తీవ్రత ఎక్కువగా వున్న కారణంగా ప్రజల సౌకర్యార్థం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లా కలెక్టరేట్ తో పాటుగా డివిజన్,మండలాల కేంద్రాలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిస్కార వేదిక లో ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని ప్రజలు ఈ మార్పును గమనించి సద్వినియోగం చేసుకోగలరని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు అందరు కలెక్టరేట్ నందు నిర్వహించే పీజీ ఆర్ ఎస్ కార్యక్రమానికి, అలాగే డివిజన్, మండల కేంద్రాల్లో పీజీఆర్ఎస్ కు సంబంధిత అన్ని శాఖల అధికారులు ఈ నెల మార్చి 24 వ తేది నుండి ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు తప్పక హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.





## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోండి

**ఎమ్మెల్యే అధిమూలం**

సత్యవేడు.మార్చి 22,మనం న్యూస్.ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరువ చేయాలని అధికారులకు ఎమ్మెల్యే కోనేటి అధిమూలం సూచించారు. శనివారం పిచ్చాటూరు వెలుగు కార్యాలయంలో ఎమ్మెల్యే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరువ చేయాలని అధికారులకుసూచించారు. ముందుగా ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫారం పండ్(పంట సంజీవిని) నిర్మాణ పనులను ఎమ్మెల్యే చేతులు మీదగా ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో మండల అధికారులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రయాణికులు చట్టాన్ని ఉల్లంఘించి ప్రయాణిస్తే ఇంకా చర్యలే.. ఎస్సై సుమన్....



ఎస్ఆర్ పురం మార్చి 22 (మనం న్యూస్).. ఎస్ఆర్ పురం మండలం లోని ఎస్సై సుమన్ శనివారం పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్ఆర్ పురం మండలం పరిధిలోని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురై ప్రయాణికుల ప్రాణాలకు గాలిలో కలిసిపోతుందని ఈ ఘటన బాధ్యత కుటుంబంలో పాటు అధికారులు కలచి వేస్తుందన్నారు ప్రయాణికులు సురక్షితంగా ప్రయాణించడానికి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు రవాణా శాఖలో కఠిన నిర్ణయాలు తీసుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు, ఇంకపై స్కూటర్ పై ప్రయాణించాలంటే హెల్మెట్ ధరించి ప్రయాణించాలని ఇద్దరు వ్యక్తులు పైగా ప్రయాణించరాదని ఆయన సూచించారు. కారులో ప్రయాణించేవారు డ్రైవర్ తో పాటు ప్రయాణికులు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించి నియంత్రణ వేగంతో మాత్రమే ప్రయాణించాలని తెలిపారు.. అనంతరం లగేజ్ ఆటో టాటా ఏసీ తదితర వాహనాలు పరిమితికి మించి అధిక సంఖ్యతో ప్రయాణిస్తే శాఖపరమైన కఠిన చర్యలు తీసుకున్నట్టు ఆయన హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించి ప్రయాణిస్తే ఇంకా చర్యలే అని ఎస్ఐ సుమన్ తెలిపారు...

### నేటి "కుచేలుడు నరసింహ యాదవ్"

## వధూవరులను ఆశీర్వదించిన "నేటి శ్రీకృష్ణుడుచంద్రన్న"


2లో

### కుప్పం నియోజక వర్గం లోని

# దివ్యాంగుల కొరకు మెగా సదరం క్యాంప్ నిర్వహణ

**దివ్యాంగులకు ఈ ప్రభుత్వ%శీ% అండ గా ఉంటుంది**

**కుప్పం ప్రజలు ఏమాత్రం ఇబ్బంది పడకూడదని ఆలోచించే ముఖ్యమంత్రి**

**ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ**





కుప్పం,మార్చి 22 మనం న్యూస్: గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు తన సొంత నియోజక వర్గమైన కుప్పం నియోజక వర్గం లోని దివ్యాంగుల కొరకు మెగా సదరం క్యాంప్ ను నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు..కుప్పం ఏరియా ఆసుపత్రి లో ఈ నెల 21,22 వ తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించిన మెగా సదరం క్యాంప్ నిర్వహణ లో భాగంగా రెండో రోజైన శనివారం క్యాంప్ నిర్వహణ ను ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ మాట్లాడుతూ. కుప్పం నియోజక వర్గంలోని దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ల నిమిత్తం నమోదు చేసుకున్న వారికి వివిధ నియోజక వర్గాల ఆస్పత్రు లలో స్లాట్ లు రావడంతో దివ్యాంగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చేది.ఈ విషయాలన్నింటినీ పరిగణన లోనికి తీసుకున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజక వర్గానికి చెందినదివ్యాంగులకు రెండు రోజులపాటు మెగా సదరం క్యాంప్ నిర్వహణకు ఆదేశాలు ఇచ్చారన్నారు. దాదాపుగా రెండు రోజులు పాటు జరిగిన మెగా సదరం క్యాంప్ ను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవడం జరిగిందన్నారు . ఈ మెగా క్యాంపులో పాల్గొన్న వారందరికీ అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.చాలా చక్కగా మెగా సదరం క్యాంప్ ను నిర్వహించడంజరిగిందన్నారు.ఈ క్యాంపు ను విజయవంతం గా నిర్వహించడం లో భాగస్వాములైన అందరినీ అభినందిస్తున్నానన్నారు.. భవిష్యత్తులో కూడా దివ్యాంగులకు ఈ ప్రభుత్వ%శీ% అండ గా ఉంటుందన్నారు. కుప్పం నియోజక వర్గ ప్రజలు ఏ మాత్రం ఇబ్బంది పడకూడదని గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరంఆలోచిస్తారనన్నారు.

# ఎస్ వి వైద్య కళాశాలలో వైద్య విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం





తిరుపతి,మార్చి22,మనం న్యూస్: ఎస్వీ వైద్య కళాశాల భువన విజయం ఆడిటోరియం నందు కళాశాల అధ్యక్షులు డాక్టర్ పి ఏ చంద్రశేఖరన్ ఆధ్వర్యంలో వైద్య విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగినది. నేషనల్ మెడికల్ కమిషన్, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, మరియు వైద్య విద్య సంచాలకులు ఆదేశాల మేరకు వైద్య విద్యార్థులు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వైద్య విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని వారి యొక్క పిల్లల భవిష్యత్తు రాబోయే రోజుల్లో వారికి కావలసిన అధునాతన వైద్య విద్య గురించి, వివిధ విభాగాల అధిపతులతో చర్చ సమావేశం నిర్వహించుకొని, వారి పిల్లలను ఉత్తమమైన వైద్యులుగా తీర్చి సంఘానికి అందించాల్సిందిగా వైద్యులను, వైద్య అధ్యాపకులను కోరారు. ఏదైనా వైద్య విద్యార్థులకు వైద్య విద్యలో గాని, ఇతర విషయాల్లో గాని ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే ఇలాంటి సమావేశాలు నిర్వహించి వలసినదిగా తల్లిదండ్రులు కోరారు. ఉత్తమైన వైద్యులుగా తల్లిదండ్రులకు, ప్రజలకు అందిస్తామని ఈ సమావేశంలో కళాశాల అధ్యక్షులు, వివిధ విభాగాల అధిపతులు, తల్లిదండ్రులకు ఈ సందర్భంగా తెలిపారు. తదుపరి కొంత మంది తల్లిదండ్రులు, వైద్య విద్యార్థిని, విద్యార్థుల, వైద్య కళాశాలకు మరియు వసతి గృహాలను, మెరుగుపరిచేందుకు వారి యొక్క తోడ్పాటును అందిస్తామని ఈ సమావేశానికి విచ్చేసిన పలువురు తల్లిదండ్రులు కళాశాల అధ్యక్షులకు విన్నవించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు మాట్లాడుతూ పరిశోధనలో ప్రగతి పథంలో మనమే ముందుండాలని, ఎస్ వి వైద్య కళాశాలకు పరిశోధనలో ఒక అడుగు ముందున్నామని ఆయన తెలిపారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర అనే నినాదంతో, మన పరిసరాలను, మన వైద్య కళాశాలను, మన వైద్య విద్యార్థుల వసతి గృహాలను, ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకొని, ఉత్తమమైన వైద్య విద్య నేర్చుకుని పేద రోగులకు మెరుగైన వైద్యం అందిద్దామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి.ఎస్.ఎన్ మూర్తి, వైద్య విద్యార్థుల వసతి గృహ ఇంచార్జ్ డాక్టర్ తులసీరామ్, వైద్య విద్యార్థినులు వసతి గృహ ఇంచార్జ్ డాక్టర్ తెరిసా రాణి, డాక్టర్ మాధవి లత, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ సునీత సిరిగిరి, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ తిరుమల రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, వైద్యులు, వైద్య విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సి పి ఆర్ ( కార్డియో పల్మనరీ రెస్పిరేషన్) ట్రైనింగ్ ప్రోగ్రామ్

**బాలాజీ నర్సింగ్ కాలేజీ చైర్మన్ డాక్టర్ వై. ప్రవీణ్**






తిరుపతి మార్చ్ 22 మనం న్యూస్ : గుండె జబ్బును అరికట్టడానికి హార్ట్ ఎటాక్ సి పి ఆర్ పద్ధతిలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు డాక్టర్లు వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలాజీ నర్సింగ్ హెూమ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ పాల్గొన్నారు .శనివారం సాయంత్రం నాలుగు గంటలకు తిరుపతి టి పి పి యం హై స్కూల్( విష్ణు నివాసం దగ్గర) జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ వారిచే సి పి ఆర్( కార్డియో పల్మనరీ రెస్పిరేషన్) ట్రైనింగ్ ప్రోగ్రామ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాలాజీ నర్సింగ్ కాలేజీ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ సిపిఆర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ వైద్యులతో పాటు ప్రతి మెడికల్ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులకు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. అలాగే ఈ మధ్యకాలంలో జిల్లాలో అవగాహన కల్పించడానికి ప్రతి హెూటల్ నందు మరియు అలాగే పోలీస్ వ్యవస్థ లాంటి రెస్క్ టీమ్స్ కి అవగాహన మరియు ట్రైనింగ్ ప్రోగ్రాములు ఇవ్వడం జరుగుతుందని దానిలో భాగంగా ప్రతి పౌరునికి విద్యార్థిని విద్యార్థులకు కూడా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని దానిలో భాగంగా జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ వారు స్కూల్స్ నందు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ప్రోగ్రాం అయినటువంటి చేసి %యిఎ% ఎస్ రత్న శేఖర్ మాట్లాడుతూ సడన్గా ఎవరైనా కుప్పకూలినప్పుడు అపస్మానిక స్థితిలో చికిత్స అందించడం ఏమాత్రం ఆలస్యమైనా ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి ఇలాంటి పరిస్థితుల్లో గుండెపోటు బాధితుల ను కాపాడేందుకు ఉన్న తక్షణమార్గం సిపిఆర్ ఈ అత్యవసర చికిత్స ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బి. మధుసూదన్ రెడ్డి, జెసి

# నేటి “కుచేలుడు నరసింహ యాదవ్”
# వధూవరులను ఆశీర్వదించిన “నేటి శ్రీకృష్ణుడుచంద్రన్న”





**పల్లా శ్రీనివాస యాదవ్ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు**



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాస్ యాదవ్ గారు తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ గారి ఇంటికి (ఓల్డ్ తిరుచానూరు రోడ్డు తిరుపతి)విచ్చేసి నూతన వధూవరులు ద్వితీయ కుమారుడు గొల్ల సుదర్శన్ యాదవ్ మరియు పూజా యాదవ్ లను ఆశీర్వదించాడు నరసింహ యాదవ్ గారి కుటుంబ సభ్యులను బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో మాట్లాడడం జరిగింది.

రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్ గారు మీడియాతో మాట్లాడుతూ...పల్లా శ్రీనివాసరావు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కామెంట్స్అసెంబ్లీ సమావేశాలు దిగ్విజయంగా ముగించుకొని తిరుమల శ్రీవారి బాలాజీ దేశానికి వచ్చాం తాను ఎమ్మెల్యే అయిన తర్వాత మొట్టమొదటిగా తిరుమలకు వచ్చానని రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చినప్పటి నుంచి ప్రజాసేవలోనే ఉన్నాను సీఎం చంద్రబాబు అనుభవం ఉన్న నాయకులని ఆయన ఆరోగ్యం బాగుంది మరింత సేవ రాష్ట్ర ప్రజలకు అందించాలని శ్రీవారిని కోరుతున్నాను అన్నారు అధికారంలోకి వచ్చిన తర్వాత అందర్నీ సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాల్సి ఉంటుంది దాని కొద్దిగా సమయం పడుతుంది క్యాడర్ అందరిని మమేకం చేసుకొని ముందుకు వెళ్తాం ఎవరిని ఎక్కడ ఇబ్బంది పెట్టము ఏఎంసీలు అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీలు పూర్తి చేస్తున్నాం ఈ నెలాఖర కల్లా నామినేటెడ్ పోస్టులన్నీ కూడా భర్తీ చేస్తాం ప్రజలు కూటమిని గెలిపించారు ఏదైతే సూపర్ సిక్స్ హామీలు ఉన్నాయి అవి కూడా పూర్తిగా నెరవేరుస్తాం

ఈ కార్యక్రమంలో తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ,మాజీ మంత్రివర్యులు ప్రసారత్నం, సత్యవేడు మాజీ ఎమ్మెల్యే హేమలత గారు, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, డిప్యూటీ మేయర్ %=. జ% మునికృష్ణ,మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ పులిహెూర మురళీకృష్ణ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణ యాదవ్, రామా యాదవ్, రాజా యాదవ్, కట్టా జయ రామ్, మున్నా స్వామి యాదవ్,చెంగయ్య తదితరులు నేటి “కుచేలుడు నరసింహ యాదవ్”ఇంటికి పెళ్లి కి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించిన

“నేటి శ్రీకృష్ణుడుచంద్రన్న”%ొా%.పల్లా శ్రీనివాస యాదవ్ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాస్ యాదవ్ గారు తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ గారి ఇంటికి (ఓల్డ్ తిరుచానూరు రోడ్డు తిరుపతి)విచ్చేసి నూతన వధూవరులు ద్వితీయ కుమారుడు గొల్ల సుదర్శన్ యాదవ్ మరియు పూజా యాదవ్ లను ఆశీర్వదించాడు నరసింహ యాదవ్ గారి కుటుంబ సభ్యులను బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో మాట్లాడడం జరిగింది.

రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్ గారు మీడియాతో మాట్లాడుతూ%ొా% పల్లా శ్రీనివాసరావు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కామెంట్స్ అసెంబ్లీ సమావేశాలు దిగ్విజయంగా ముగించుకొని తిరుమల శ్రీవారి బాలాజీ దేశానికి వచ్చాంతాను ఎమ్మెల్యే అయిన తర్వాత మొట్టమొదటిగా తిరుమలకు వచ్చానని రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చినప్పటి నుంచి ప్రజాసేవలోనే ఉన్నాను సీఎం చంద్రబాబు అనుభవం ఉన్న నాయకులని ఆయన ఆరోగ్యం బాగుంది మరింత సేవ రాష్ట్ర ప్రజలకు అందించాలని శ్రీవారిని కోరుతున్నాను అన్నారు అధికారంలోకి వచ్చిన తర్వాత అందర్నీ సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాల్సి ఉంటుంది దాని కొద్దిగా సమయం పడుతుంది క్యాడర్ అందరిని మమేకం చేసుకొని ముందుకు వెళ్తాం ఎవరిని ఎక్కడ ఇబ్బంది పెట్టము ఏఎంసీలు అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీలు పూర్తి చేస్తున్నాం ఈ నెలాఖర కల్లా నామినేటెడ్ పోస్టులన్నీ కూడా భర్తీ చేస్తాం ప్రజలు కూటమిని గెలిపించారు ఏదైతే సూపర్ సిక్స్ హామీలు ఉన్నాయి అవి కూడా పూర్తిగా నెరవేరుస్తాం ఈ కార్యక్రమంలో తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ,మాజీ మంత్రివర్యులు ప్రసారత్నం, సత్యవేడు మాజీ ఎమ్మెల్యే హేమలత గారు, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, డిప్యూటీ మేయర్ %=. జ% మునికృష్ణ,మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ పులిహెూర మురళీకృష్ణ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణ యాదవ్, రామా యాదవ్, రాజా యాదవ్, కట్టా జయ రామ్, మున్నా స్వామి యాదవ్,చెంగయ్య తదితరులు



## పోషణ్ బి పడాయి బి పై
## శిక్షణ తరగతులు విజయవంతం

కలికిరి మార్చి 22 మనం న్యూస్ : పోషణ్ బి పడాయి బి కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల వనరుల కేంద్రంలో సిడిపిఓ భారతీ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణా తరగతులు శనివారం తో విజయవంతంగా ముగిశాయి. అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణలో పొందిన సామర్థ్యాలను గుర్తించడానికి మొదటి రోజు ప్రీ టెస్ట్ చివరి రోజు పోస్ట్ టెస్ట్ నిర్వహించారు. చివరి రోజు అప్పుడే పుట్టిన నవజాత శిశువు నుంచి ఆరు సంవత్సరాల శిశువుల్లో అంగవైకల్యం ఎలా గుర్తించాలి. అంగవైకల్యం కలిగిన చిన్నారులకు ఆరోగ్య పరిరక్షణలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి వాటి పరిష్కార మార్గాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అరుంధతి రెడ్డి రెడ్డి సర్తజ్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో
## మజ్జిగ చలివేంద్రం ప్రారంభం.



కలికిరి మార్చి 22 మనం న్యూస్ : రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలికిరి ఇందిరమ్మ కాలనీలోని ధరణి హెూటల్ ఆవరణలో శనివారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా కవి రచయిత వేంపల్లి అబ్దుల్ ఖాదర్ విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మదనపల్లె వయా తిరుపతి రహదారి కావడంతో తిరుమల కు వెళ్లే భక్తులు, పాదచారులు స్థానికులు వేసవి తాపానికి పడుతున్న ఇబ్బందులను గమనించి తమ వంతు ఏదైనా చేయాలన్న సంకల్పంతో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేంపల్లి అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘం వారు అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తున్నారని కొనియాడారు. మజ్జిగ చలివేంద్రం ఏర్పాటుతో బృహత్కార్యాన్ని తలపెట్టారని అన్నారు ఇటువంటి మరెన్నో సమాజ సేవ కార్యక్రమాలకు ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. లాయర్ రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవలోనే మానవత్వం దాగుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు మాన్యం రాజారెడ్డి తాతిరెడ్డి, ఎన్ సత్యనారాయణరెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఎంఐ హనీఫ్ జయరామిరెడ్డి, అమరనాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ వాటర్ డే సందర్బంగా
## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వాటర్ బ్రోచర్ ఆవిష్కరణ



తిరుపతిటౌన్, మార్చి22,మనం న్యూస్: వరల్డ్ వాటర్ డే సందర్భంగా నేటి శనివారం జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్ గారి చేతుల మీదుగా కలెక్టరేట్ నందు వాటర్ బ్రోచర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేచురల్ మినరల్ డ్రింకింగ్ వాటర్ (ఎటువంటి కెమికల్, మినరల్స్ కలపకుండా ) అందరికి అందుబాటులో ఉండాలని, ప్రజలు ఆరోగ్యకరమైన నీటిని త్రాగాలని తెలిపారు. అదేవిధంగా %××- ౹అతీబజూఫ్అ% ప్రొఫెసర్ అండ్ %జణ×% వాటర్ ను కనుగొన్న సైంటిస్ట్ అయిన %ణతీ%. షిహాబుద్దీన్ గారిని అభినందించారు. అనంతరం %వీజూహీా౹ాణ , ఐ=ణూ౹ాణ% గారికి %జణ×% వాటర్ యూనిట్లు పెట్టి మహిళలకు ఉపాధి కల్పించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లౌడ్ టీమ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ రాజేంద్ర నాథ్ రెడ్డి గారు , ప్రసాద్ మరియు %చీ+జుచీ - ××% ఇంకుబ్యేషన్ కంపెనీ రమేష్ మరియు అర్జున్ రాజ్ పాల్గొన్నారు.

## పిల్లల సంరక్షణ విద్యపై అత్యంత అవగాహన పెంచుకోవాలి
**సి డి పి ఓ శ్యామ్ సుగుణ కుమారి**



గుడిపాల మార్చి 22మనం న్యూస్: అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు సంరక్షణ వారి విద్యపై అంగన్వాడి టీచర్లకు అత్యంత అవగాహన ఇప్పించడమే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని సిడిపిఓ శ్యామ్ సుగుణ కుమారి తెలిపార. గుడిపాల మండలంలోని శ్రీరంగపల్లి జడ్పీ హైస్కూల్ ఆవరణంలో అంగన్వాడి సూపర్వైజర్లు టయాజో కాశి, పుష్ప ల ఆధ్వర్యంలో మూడు రోజులు నిర్వహించిన 70 అంగన్వాడి టీచర్లకు అవగాహన సదస్సు జరిగింది. శనివారం ముగింపు కార్యక్రమంలో సిడిపిఓ మాట్లాడుతూ2023 లో ఢిల్లీలో మంత్రి శృతి రాణి ప్రవేశపెట్టిన చట్టం ప్రకారం2030 నాటికి అన్ని కేంద్రాలలో నాణ్యమైన బాల్యం అభివృద్ధి సంరక్షణ, సావత్రిక విద్యపై అవగాహన సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అలాగే 3 సంవత్సరం 6 సంవత్సరాల పిల్లలకు85% మెదడు పెరుగుదల మొదటి దశలో సంభవిస్తుందన్నారు ఈ వయసు పిల్లలకు ఈసీసీఈ కూడా ప్రతి నెల మొదటి బుధవారం అంగన్ కేంద్రాలలో నిర్వహిస్తారని పిల్లలు ఎదుగుదల పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు . తక్కువ ఎదుగుదల ఉన్నవారికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లిదండ్రులకు తెలియజేయాల్సిన బాధ్యత అంగన్వాడీలదే అన్నారు . బాల్యంలో ఉన్న పిల్లల జీవితానికి గురించి తెలియజేయడం అంగన్వాడీలదే అన్నారు

## చిన్నారుల్లో సామాజిక అభివృద్ధి ని సాధించాలి.



చౌడేపల్లి మార్చి 22 మనం న్యూస్: చిన్నారులు సామాజిక అభివృద్ధి ని సాధించేలా చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు సులోచన రమాదేవిలు అన్నారు స్థానిక ప్రాథమిక పాఠశాల నందు మూడు నుంచి 6 సంవత్సరముల మధ్య గల పిల్లలకు సృజనాత్మకత శరీర పెరుగుదల సామాజిక అభివృద్ధి లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు లో కాస్ట్ లో కాస్ట్ బొమ్మలను తయారీ వంటి వాటిపై రెండవ రోజు శిక్షణలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండలంలోని 66 అంగన్వాడి కేంద్రాలకు చెందిన కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు

## 25న శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి పుష్పయాగం

**రేపు పుష్ప యాగానికి అంకురార్పణ**



చంద్రగిరి: మండలంలోని శ్రీనివాసమంగాపురంలో ఉన్న శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మార్చి 25వ తేదీన శాస్త్రోక్తంగా పుష్పయాగం జరుగనుంది. ఇందుకోసం మార్చి 24వ తేదీ సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహిస్తారు. ఆలయంలో మార్చి 18 నుంచి 26వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం.

మార్చి 25న ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు.

శ్రీ కళ్యాణ వెంకన్న పుష్పయాగాన్ని పురస్కరించుకుని మార్చి 25న స్వర్ణపుష్పార్చన, నిత్య కల్యాణోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసి నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## అమ్మవారి సేవలో ఆముదాలవలస శాసన సభ్యులు కోణ రవికుమార్



తిరుచానూరు, మార్చ్ 22 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని శ్రీకాకుళం జిల్లా, ఆముదాలవలస నియోజకవర్గ శాసనసభ్యులు కోణ రవికుమార్ శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఆలయ సూపరింటెండెంట్ రమేష్, వి.ఐ. రాము అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేష్ రెడ్డి





కాణిపాకం మార్చ్ 22 మనం న్యూస్ శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మరియు చిత్తూరు జిల్లా పోర్ట్ పోలియో న్యాయమూర్తి జస్టిస్ శ్రీ సురేష్ రెడ్డి గారు, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ భీమారావు గారు, ఐరాల ఎమ్మార్వో, సి.ఐ శ్రీధర్ నాయుడు, తవనంపల్లె ఎస్సై, సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, చిత్తూరు కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో అహోబిలం మఠం పీఠాధిపతి కి టీటీడీ పెద్ద మర్యాద





తిరుమల,మార్చి 22, మనం న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని అహోబిలం మఠం పీఠాధిపతి శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వాముల వారు శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సాంప్రదాయ మర్యాద ( పెద్ద మర్యాద ) ప్రకారం టీటీడీ కార్యనిర్వాహణాధికారి జై శ్యామల రావు, అదనపు కార్యనిర్వాహణాధికారి సి.హెచ్ వెంకయ్య చౌదరి మరియు ఆలయ అధికారులు ఆలయ అర్చకులు స్వామివారి ఆలయ మహాద్వారం వద్దకు చేరుకొని అహోబిలం మఠం పితాధిపతి శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వాముల వారికి ఆలయ ఇస్తికపాల్ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో స్వామివారి ఆభరణాల ఇంచార్జ్ ( బొక్కసం ) గురురాజస్వామి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాదం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

**అభివృద్ధి పనులను పరిశీలించిన టిటిడి చైర్మన్**





తిరుపతి(టీటీడి),మార్చి22,మనం న్యూస్: తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి భక్తుల రాక పెరుగుతోందని, ఈ ఆలయాన్ని అని విధాల అభివృద్ధి చేస్తామని టీటీడీ చైర్మన్ బీ ఆర్ నాయుడు తెలిపారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చైర్మన్ శనివారం స్థానిక ఎంఎల్ఏ శ్రీ ఆరణి శ్రీనివాసులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ, తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి తిరుమల శ్రీ వేంటేశ్వరస్వామికి సోదరిగా చెబుతారన్నారు. శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనానికి వస్తున్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టీటీడీ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఆలయ పునర్నిర్మాణ పనులలో భాగంగా మొదటి విడతగా రూ.3.75 కోట్లతో అభివృద్ధి జరుగుతున్నాయని చెప్పారు. ఇందులో ఆర్చ్, ఎస్ఎస్ గ్రిల్స్, రాతి ఫ్లోరింగ్, డ్రైనేజ్ తదితర పనుల పురోగతిని చైర్మన్ పరిశీలించి పలు సూచనలు చేశారు.

అదేవిధంగా రెండో విడత అభివృద్ధి పనులకు రూ.3.90 కోట్లతో ప్రతిపాదనలు వచ్చినట్లు తెలిపారు. ఇందులో ముఖ మండపం, పోటు, తూర్పు, ఉత్తరం, పశ్చిమ వైపు ప్రాకారాలు, మరుగుదొడ్లు తదితర పనులకు సంబంధించి రాబోవు టీటీడీ బోర్డు సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు. మే 6 నుండి 13వ తేదీ వరకు గంగమ్మ జాతర వైభవంగా నిర్వహించేందుకు టిటిడి అన్ని విధాల సహకారం అందిస్తుందని తెలిపారు. అంతకుముందు చైర్మన్ తాతయ్యగుంట గంగమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు జీ. భానుప్రకాష్ రెడ్డి,ఎం.శాంతారాం,సీఈ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**24 నుండి అమలులోకి రానున్న**

# తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై శ్రీవారి దర్శనం




తిరుమల,మార్చి22,మనం న్యూస్: మార్చి 25 మరియు మార్చి 30వ తారీఖుల్లో శ్రీవారి ఆలయంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం సోమవారం అనగా మార్చి 24వ తారీఖు నుండి అమలులోకి రానుంది. ఇందులో భాగంగా ఆదివారం నాడు సిఫార్సు లేఖలు స్వీకరించడం జరుగుతుంది. అయితే ఇదివరకే టీటీడీ ప్రకటించిన విధంగా ఈనెల 30వ తారీఖున శ్రీ విశ్వావసు నామ సంవత్సర తెలుగు ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మార్చి 25వ తారీఖున మంగళవారం నాడు శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనున్న నేపథ్యంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయబడ్డాయి. ఈ కారణంగా మార్చి 25వ తేదిన వీఐపీ బ్రేక్ దర్శనం కొరకు మార్చి 24వ తారీఖున ఎటువంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవని భక్తుల స్పష్టత కొరకు మరోసారి తెలియజేయడమైనది.

అదేవిధంగా ఇప్పటివరకు సోమవారం వీఐపీ బ్రేక్ దర్శనానికి గాను ఆదివారం ఆంధ్ర ప్రజా ప్రతినిధుల నుండి స్వీకరిస్తున్న సిఫార్సు లేఖలు ఇకపై శనివారం నాడు (ఆదివారం దర్శనం కొరకు) స్వీకరించబడతాయని కూడా టీటీడీ గతంలోనే స్పష్టం చేసింది. అయితే మార్చి 30వ తారీఖున ఆదివారంనాడు శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ కారణంగా మార్చి 29వ తారీఖున శనివారం నాడు ఎటువంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవని మరోసారి టీటీడీ స్పష్టం చేస్తోంది. ఈ మార్పులను భక్తులు దృష్టిలో ఉంచుకొని టిటిడికి సహకరించవలసిందిగా కోరడమైనది.

**దోర్నకంబాలలోమండలం పరిషత్ ప్రాథమికోన్నత**

# పాఠశాలబివృద్ధికి సహకరించిన: బైరెడ్డి భాను ప్రకాష్





చంద్రగిరి, మార్చి 22 మనం న్యూస్ : మండల పరిధిలోని దోర్న కంబాల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు బైరెడ్డి భాను ప్రకాష్ అభివృద్ధికి చేయూతనిచ్చారు. శనివారం పాఠశాలకు 10 కంప్యూటర్లు, 10 టేబుల్స్, 10 కుర్చీలు, మరియు 25 డస్కులు బైరెడ్డి భాను ప్రకాష్ వితరణ చేశారు. విద్యార్థుల కోసం ఆటస్థలం సదును చేశారు. అదేవిధంగా పాఠశాలలో వంటగదిని ఆధునీకరణ చేయించారు. సీసీ కెమెరాలు పాఠశాలలో ఏర్పాటు చేశారు. సుమారు రూ"5,50,000/లక్షలతో పాఠశాల అభివృద్ధికి చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానని పెంపొందించుకోవాలని, మంచి జ్ఞానాన్ని పొంది. ఉన్నత చదువులు క్రమశిక్షణతో చదువుకొని సమాజ సేవలో మీరు ఒకడిగా భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు ఉపదేశించారు. ఈ క్రమంలో ఎంఈఓ లు శ్రీ వరం లలిత కుమారి భాస్కర్ బాబు మరియు పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, వి ఏ సంధ్య లక్ష్మి, కె. రాజేంద్ర, ఆర్ ఎల్ ఉమ,కె. అనూష, బి. గుర్రమ్మ, విద్యార్థిని విద్యార్థులు బైరెడ్డి భాను ప్రకాష్ ను దుశ్శాలవతో ఘనంగా సన్మానించారు.

# మార్చి 25న శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో పుష్పయాగం

**మార్చి 24వ తేదీన అంకురార్పణ**



తిరుపతి,మార్చి 22,మనం న్యూస్: శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మార్చి 25వ తేదీన శాస్త్రోక్తంగా పుష్పయాగం జరుగనుంది. ఇందుకోసం మార్చి 24వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహిస్తారు. ఆలయంలో ఫిబ్రవరి 18వ తేదీ నుంచి 26వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం. ఇందులో భాగంగా మార్చి 25వ తేదీ ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు. శ్రీవారి పుష్పయాగాన్ని పురస్కరించుకుని మార్చి 25వ తేదీన స్వర్ణపుష్పార్చన, నిత్య కల్యాణోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది.

# ఫార్మాకలజీ విభాగం వైద్య విద్య కార్యశాల





తిరుపతి,మార్చి22,మనం న్యూస్: ఎస్ వి వైద్య కళాశాల ఫార్మాకలజీ విభాగం లో ఒక్క రోజు కార్యశాల ప్రారంభించిన అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపల్ డాక్టర్ పి ఏ చంద్రశేఖరన్.

మార్చి 22, 2025, న డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం జోనల్ నిరంతర వైద్య విద్య కార్యక్రమం (%జవీజు% జోన్ %×××%) ను "రసాయన చికిత్సలో అభివృద్ధి చెందుతున్న ధోరణులు మరియు వినూత్న ప్రయోగాలు" అనే అంశంపై ఫార్మకాలాజి విభాగం, ఎస్.వి. వైద్య కళాశాల , తిరుపతి. ఈ కార్యక్రమం అగ్రగణ్య అకాడమీషియన్లు, పరిశోధకులు మరియు వైద్య నిపుణులను సమకాలీన రసాయన చికిత్స మరియు సూక్ష్మజీవుల వ్యతిరేక చికిత్సల ప్రగతిపై చర్చించేందుకు ఒక వేదికగా నిలిచింది.

ప్రిన్సిపాల్ నిరంతర వైద్య విద్యా మరియు ఔషధ శాస్త్ర పరిశోధనల ప్రాముఖ్యత గురించి క్లుప్తముగా వివరించారు. ఈ నిరంతర వైద్య విద్య శాస్త్రీయ ప్రముఖ నిపుణులచే క్రింది ముఖ్యాంశాలపై సమగ్రమైన ప్రసంగాలు తిరుపతి, ఎస్. వి. మెడికల్ కళాశాల, ఫార్మకాలజీ విభాగం ఆచార్యులు ద్వారా 1. గత రెండు సంవత్సరాల్లో ఇటీవల ఆమోదించబడిన సూక్ష్మ జీవుల వ్యతిరేక ఔషధాలు – డా. ఎం. ఆశలత, ప్రొఫెసర్ %డ% హెచ్.ఒ.డిలి. 2. మలేరియా నిర్వహణలో తాజా ధోరణులు– డా. యు. భారతి, ప్రొఫెసర్ 3. ఇమ్యూనోటాక్సిన్స్: అభివృద్ధి చెందుతున్న చికిత్సా విధానాలు– డా. ఎం. అమృత్ కిరణ్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ 4.. హెచ్ఐవిలో అవకాశవాద సంక్రమణల నిర్వహణ డా. జి. సురేంద్ర కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్, 5. బహుళ–ఔషధ నిరోధక (%వీణ=%) మరియు విస్తృతంగా ఔషధ నిరోధక (%శణ=%) క్షయ వ్యాధి చికిత్సలో పురోగతి– డా. ఇ. భార్గవి, అసిస్టెంట్ ప్రొఫెసర్, 6.. నియోనేటల్ సెప్సిస్ మరియు నిర్వహణ డా. వి.ఎస్. అంజన్ కుమార్, ప్రొఫెసర్, పీడియాట్రిక్స్ విభాగం, ఎస్.వి.ఎం.సి, తిరుపతి. 7. క్యాన్సర్ చికిత్సలో వృక్ష ఉత్పత్తుల ఉపయోగం – డా. ఎన్. అనిత, ప్రొఫెసర్ %డ% హెచ్.ఒ.డి గారు ఫార్మకాలాజీ విభాగం, ఎస్.ఎం.సి, విజయవాడ ఉపన్యసించారు. ఫార్మకాలాజీ క్విజ్ ను డా. ఎల్. మీనాక్షి అసోసియేట్ ప్రొఫెసర్, డా. ఎం. రాధ, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా. ఎన్. శరత్ చంద్ర, అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు డా. సి.ఎన్. రమ్య మూర్తి, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఫార్మకాలాజీ విభాగం, ఎస్.వి.ఎం.సి, తిరుపతి నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ జోనల్ నిరంతర వైద్య విద్య( %జవీజు%) కు విశేష స్పందన లభించి, 230 కి పైగా మెడికల్ ఫ్యాకల్టీ మరియు పీజీ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శాస్త్రీయ సమావేశాలు శాస్త్రీయ చర్చలకు వేదికగా నిలిచి, సంక్రమణ రుగ్మతలు మరియు క్యాన్సర్ చికిత్సకు సంబంధించి అభివృద్ధి చెందుతున్న ఔషధ చికిత్సలు మరియు వ్యూహాలపై అమూల్యమైన అవగాహన ఎంతైనా అవసరం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి ఎస్ ఎన్ మూర్తి, ఫార్మకాలజి విభాగ వైద్యులు, వైద్య సిబ్బంది, మరియు ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీరకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తికి విచ్చేసిన కంచికామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి.



శ్రీకాళహస్తి, మార్చి 22,మనం న్యూస్. ఆధ్యా త్మిక విజయయాత్రలో భాగంగా శనివారం శ్రీకాళహస్తికి కంచికామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారు విచేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.

## ఎస్వీ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో

# అంబరానంటిన "స్పార్క్ - 2025" సంబరాలు




తిరుపతి : స్థానిక కారకంబాడి మార్గం లోని ఎ స్వీ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కళాశాల లో ఇంటెర్కాలేజీ స్పోర్ట్స్ మరియు కల్చరల్ వేడుకలు – "స్పార్క్ – 2025" ఘనంగా రెండు రోజులు శుక్రవారం, మరియు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోహో సీనియర్ మేనేజర్ జీవిత సత్యనారాయణ హాజరై కళాశాల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాలలో రాణించడంతో పాటు ప్రస్తుత పోటీ వాతావరణంలో నిలదొక్కుకోవాలంటే నిరంతర సాధన , నైపుణ్య ఆశాక్యత, సృజనాత్మకత లాంటి అంశాలలోప్రత్యేక శ్రద్ధ కనపర్చవలయునని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల చైర్మన్ ఏ గంగిరెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ అంబవరం మరియు సెక్రటరీ ప్రదీప్ అంబవరం మాట్లాడుతూ తమ విద్యార్థులు దేశ విదేశాలలో రాణించి ఎ స్వీ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కళాశాల కీర్తి పతాకాన్నిఎగురవేయాలని అభిలషించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా కాలేజీ 2024 వార్షిక రిపోర్ట్ ని వివరించారు. అధ్యాపకుల అవార్డ్స్, విద్యార్థులు సాధించిన పథకాలు,విజయాల్ని ఘనంగా కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాల ఇటు జేఎన్టీయూ పరిధిలోనే కాకుండా దేశ వ్యాప్తంగా టాప్ వంద కాలేజీల్లోకుడా చోటు దక్కించుకోవడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. ఈ వేడుకలు సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు, ఉతేజాన్ని ఉత్సాహం నింపాయి.ఈ వేడుకలు సందర్భంగా ఉత్తమ ప్రతిభావంతులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ ఇంటెర్కాలేజీ స్పోర్ట్స్, కల్చరల్ వేడుకలు కి రాష్ట్రం నలుమూలల నుండి 1000మంది విద్యార్థు పాల్గొన్నారు. వివిధ క్రీడా పోటీలు సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రైజెస్ మరియు ప్రశంసా పత్రములు బహూకరించారుఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అందరిని అలరించారు.విద్యార్థుల ఆటపాటలతో, కేరింతలతాయో, ఎంతో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రో షో , మ్యూజిక్ బ్యాండ్ , విద్యార్థుల సాంస్కృతిక విన్యాసాలు , విద్యార్థుల ఫాషన్ వాక్ నిర్వహించారు, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఈ స్పార్క్ –2025 వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా స్టూడెంట్స్ అఫైర్స్ కమిటీ డీన్ డాక్టర్ వి మధురిమ, డాక్టర్ గురు మహేష్ వ్యవహరించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తారకేశ్వర్ ,వివిధ విభాగాధిపతులు, డీన్స్,అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య రీసెర్చ్ లో కృత్రిమ మేధస్సు పాత్రఖచ్చితమైన ఫలితాలు

**అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ పే చిట్టి నరసమ్మ అన్నారు.**




శనివారం మెడికల్ కాలేజీలోని కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో "ప్రజారోగ్య రీసెర్చ్ లో కృత్రిమ మేధస్సు పాత్ర" అనే అంశంపై ఇంటర్నీస్,పి.జి విద్యార్థులచే సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ యందు ప్రిన్సిపల్ మాట్లాడుతూ వైద్యరంగంలో ఇమేజింగ్ టెక్నాలజీ, డేటా అనలైజేషన్ మొ..విభాగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర మంచి ఫలితాలను ఇస్తుందని రాబోవుకాలంలో ప్రజారోగ్యానికి అవసరమయ్యే ఏఐ ను ఉపయోగించుకొని చక్కటి ప్రణాళికలు రూపొందించుకోవచ్చుఅన్నారు. వైద్యులకు రోగుల సేవలో ఎ.ఐ ఎంతో ఉపయోగ పడుతుందని తద్వారా మరింత మెరుగైన సేవలు రోగులకు అందుతాయని అన్నారు. కమ్యూనిటీ మెడిసిన్ హెచ్.ఓ.డి డాక్టర్ పి. సుధా కుమారి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తక్కువ సమయంలో లక్షల మంది రోగుల డేటాను అనలైజ్ చేయవచ్చని తద్వారా ప్రజారోగ్యంలో మరింత ఖచ్చితత్వంగా ప్రణాళిక రూపొందించుకొని ప్రజలకు వైద్య సేవలు అందించవచ్చు అన్నారు. ఈ సెమినార్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను అవసరమైన మేరకు ఉపయోగించుకోవాలని ప్రతిదానికి దాని మీదే ఆధారపడితే వైద్యులకు రోగులకు మధ్య హ్యూమన్ టచ్ మిస్ అవుతుందని, తద్వారా రోగులకు సంతృప్తి మిస్ అవుతుందన్నారు. ఏఐలో డేటా,సాంకేతిక తేడాలు వస్తే ఫలితాలు కూడా ఇబ్బందులు ఎదురవుతాయని చర్చించడం జరిగింది. ఇంటర్నీస్ నిర్వహించిన ఈ సెమినార్ యందు ప్రొఫెసర్ సింధియా శుభప్రద, అసోసియేట్ డాక్టర్ అరుణ, అసిస్టెంటుల్/ డి.సి.హెచ్.యస్ లు డా. స్వర్ణ కుమారి, డా.రవి నాయక్, డా. వెంకటరమణ, డా. పుష్పలత, డా. ప్రవీణ, డా .వెంకటేశ్వర్లు,ఇంటర్నీస్(శ్రావణి, సాహితి),పీజీ వైద్య విద్యార్థులు ఈ సెమినార్ యందు పాల్గొన్నారు.

# విన్నియోగదారుడా మేలుకో.. నకిలీ వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**వస్తువుల నాణ్యత ప్రమాణాలపై అవగాహన పెంపొందించుకోవాలి,: ప్రిన్సిపాల్ ఎన్. రేఖ**




వినియోగదారుడా మేలుకొని, నకిలీ వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వస్తువుల నాణ్యత ప్రమాణాలపై అవగాహన పెంపొందించుకోవాలని స్థానిక ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్. రేఖ పేర్కొన్నారు. శనివారం ఎపి మోడల్ స్కూల్ రాయచోటి పాఠశాలలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (భారతీయ ప్రమాణాల సంస్థ) వారి ఆధ్వర్యంలో స్టాండర్డ్స్ క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ ఎన్. రేఖ మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించడం మంచి పరిణామం అన్నారు. వీటి ద్వారా మోసాల నుంచి కొనుగోలుదారుడు తనను తాను రక్షించుకోవచ్చన్నారు. భారతీయ ప్రమాణాల సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలల్లో స్టాండర్డ్స్ క్లబ్బులను ఏర్పాటు చేయడం ద్వారా సమాజంలో ఏ వస్తువు నకిలీదో, ఏది ఒరిజినల్ అనే విషయమై విద్యార్థులు అవగాహన పెంపొందించుకుంటారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన లో ప్రథమ బహుమతి బి ఉదయ్ కిరణ్రూ. 1000, ద్వితీయ బహుమతి కె నిహారిక రూ. 750, తృతీయ బహుమతి జె వీర కుమారి రూ. 500, ప్రోత్సాహక బహుమతి ఆర్ నిస్సి రూ. 250 గెలుపొందారు. పోస్టర్ ప్రదర్శన లో ప్రథమ బహుమతి బి ఉదయ్ కిరణ్రూ. 1000, ద్వితీయ బహుమతి ఆర్ వీర అశ్వినిరూ. 750, తృతీయ బహుమతి కె సుష్మిత రూ. 500, ప్రోత్సాహక బహుమతి ఇద్దరు కె నిహారిక, జె హరిని సెరి. 250 గెలుపొందారు. ప్రామాణిక రచన లో ప్రథమ బహుమతి ఆర్ నిస్సి. 1000, ద్వితీయ బహుమతి కె నిహారిక. 750, తృతీయ బహుమతి ఎన్ కార్తీక్ రెడ్డి రూ. 500, ప్రోత్సాహక బహుమతి ఇద్దరు ఎం బాలాజీ,ఎస్ సస్మిత్ నాయుడు సెరి. 250 నగదుతో పాటు మోమెంటో, సర్టిఫికెట్స్ ను ప్రదానం చేశారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్టాండర్డ్ క్లబ్ మెంటర్ వి ప్రసన్న కుమార్, ఉపాధ్యాయులు బి మహేశ్వర్ రెడ్డి, ఎన్ రజని కృష్ణ, రేవతి, గోపాల్ కృష్ణయ్య గౌడ్, గీతాంజలి, లక్ష్మి ప్రసన్న, క్లబ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బెల్టుషాపుల జోరు.. జనం బేజారు

**మత్తులో జోగుతున్న పల్లెలులి**

**కిరాణా షాపుల్లో విచ్చలవిడిగా అమ్మకాలులి ఇష్టా రాజ్యం గా బెల్ట్ షాప్ ల యజమానులు పేరుకే కిరాణా కానీ లోపల మాత్రం మందు తప్ప ఏమి ఉండదు**

**పెడదారి పడుతున్న యువత**

**పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**



ఎటపాక మార్చి 22 వుదయం న్యూస్ :అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం తాగేందుకు బుక్కెడు నీరు లేని పల్లెలు ఉన్నాయి. కానీ మందు దొరకని లిపల్లెలు మాత్రం ఒక్కటి కూడా లేదు. పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. గ్రామాలకు నెల్లిపాక వైన్ షాప్ నుండి నెంబర్ లేని సూపర్ ఎక్స ఎల్ బండ్ల పై సంచుల్లో తెచ్చుకుంటున్న బెల్ట్ యజమానులు మండలంలోని నెల్లిపాకా, ఎటపాక లో వైన్స్ షాపులు అధికారి కంగా ఉన్నాయి. వాటి నుండీ నేరుగా బెల్టు షాపులకు మద్యం అధికంగా తరలి పోతుంది. దీంతో

పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి. మండల కేంద్రాలలో , గ్రామాల్లో పుట్టగొడుగుల బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధి పాలవుతున్నాయి. మండల కేంద్రం సహా గ్రామాల్లో బహిరంగంగానే బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. అనుమతి పొందిన వైన్ షాపుల నుంచే వందల సంఖ్యలో మద్యం బాటిల్లు బెల్టు దుకాణాలకు తరలిస్తున్నట్లు నిఘావర్గాలు పేర్కొంటున్నాయి. సంబంధిత ఎక్సైజ్ శాఖ అనుసంధానంలో, బెల్టు దుకాణాల నిర్వహణకు ప్రోత్సాహం ఉందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. గ్రామాలు హోటల్లో బెల్ట్ షాపులు కొనసాగుతూ ప్రజలు మత్తులో చిత్తవుతున్నా.. నిరోధించాల్సిన సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఓవైపు గుడుంబా మానేసిన వారికి ప్రభుత్వం స్వయం ఉపాధి మార్గాలతో జీవన ఉపాధి కల్పిస్తుంటే మరోవైపు బెల్ట్ షాపులు పల్లె ప్రజలను మత్తులో ముంచెత్తుతున్నాయి. కానీ ఆబ్కారీ శాఖ అధికారులు మాత్రం కన్నెత్తి కూడా చూడటం లేదు.ఎప్పుడో ఒకసారి వొచ్చిన చూచి చూడనట్టు వెళ్లిపోతున్నారు.

మండలంలోని నెల్లిపాక, ఎటపాక వైన్ షాప్ నిర్వాహకులు బెల్ట్ షాపులకు మందు విక్రయించేందుకే అధిక ప్రయారిటీ ఇస్తున్నారు. కస్టమర్స్ కు నేరుగా అమ్మితే ఎమ్మార్పీ వస్తుంది. అదే బెల్ట్ షాప్ కు అమ్మితే ఎంఆర్పీకీ మించి అమ్మొచ్చనే ఉద్దేశంతో వైన్ షాప్ నిర్వాహకులు ఈ పనికి పాల్పడుతున్నారు. వైన్ షాపులలో మామూలు లిక్కర్ ఉంచి... బెల్ట్ షాపులకు మంచి మందులు సప్లై చేస్తున్నారు. పేరున్న బ్రాండ్లను క్వార్టర్ బాటిల్ పై రూ.50 వరకు ఎక్కువ రేట్లకు బెల్ట్ షాపులకు పంపిస్తున్నారు. మొదట ఎమ్మార్పీ పై రూ.30 అదనంగా అమ్మిన వైన్ షాప్ ల నిర్వాహకులు, ఇప్పుడేమో ఏకంగా క్వార్టర్ బాటిల్ పై రూ.30 అదనంగా బెల్ట్ షాపు నిర్వాహకుల వద్ద తీసుకుంటున్నారు. వాళ్లు మరో రూ.40 చూసుకొని కస్టమర్లకు ఇస్తున్నారు. వైన్ షాపుకు వచ్చిన కస్టమర్లకు మాత్రం అడిగిన బ్రాండ్ లేదని, ఇతర బ్రాండ్లకు చెందిన సీసాలను అంటగడుతున్నారు. దీంతో కొన్నిసార్లు షాపులోని సిబ్బందితో మందు బాబులు గొడవకు దిగుతున్నా పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి. బెల్టు షాపుల తీరు మూడు పువ్వులు ఆరుకాయలుగా మారుతుంది. కానీ మందుబాబుల కుటుంబాలు మాత్రం రోడ్డున పడుతున్నాయి. ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తూ అడ్డు అదుపులేకుండా మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. వైన్ షాపుల యజమానుల నిర్వాహకంతో మండలంలో రోజుకో కొత్త బెల్ట్ షాపు పుట్టుకొస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు. దీనిని అరికట్టాల్సిన అధికారులు వంత పడటం తో మద్యం ధరలకు రెక్కలు వస్తున్నాయి. ఇకనైనా ఎక్సైజ్ శాఖ, పోలీసు శాఖ స్పందించి బెల్టు షాపుల అక్రమ దందా ను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## డాక్టర్స్ కమిటీ అధ్యక్షులు గా ముప్పాల శివశంకర్ నియామకం.

శ్రీకాళహస్తి, మార్చి 22,మనం న్యూస్. వైయస్సార్సీపిశ్రీకాళహస్తి నియోజకవర్గం డాక్టర్స్ కమిటీ అధ్యక్షులుగా ముప్పాల శివశంకర్ నియమకం అయ్యారు. శనివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు.శు భాకాంక్షలు తెలిపి సన్మానించారు.



## "ఎంఎంబిజీ"తో చదువు ఈజీ ముగింపు సమావేశంలో- ఆర్జెడి శ్యామ్యూల్




తిరుపతి,మార్చి 22 : 30 రోజుల్లో తెలుగు రీడింగ్ ఎంబీబీఎస్ శిక్షణ తో చదువు ఈజీగా ఉంటుందని కడప ఆర్జెడి శ్యాముల్ అన్నారు. మేక్ మై బేబీ జీనియస్ వ్యవస్థాపకులు భాస్కర్ రాజు ఎడ్యుకేషనల్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు 30 రోజుల్లో తెలుగు రీడింగ్ శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ప్రాంతీయ విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ శామ్యూల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. స్థానిక సంజయ్ గాంధీ కాలనీలోని మున్సిపల్ కార్పొరేషన్ యూపీ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రెండు మూడు తరగతి ల విద్యార్థులు పదవ తరగతి పుస్తకాలను ఈజీగా చదవగలరని ఈ శిక్షణ ద్వారా వెల్లడైందని పేర్కొన్నారు. భాషా పరిజ్ఞానాన్ని సులభంగా తెలుసుకోవడం, తెలుగు వ్రాయడం చదవడం ఈజీగా నేర్చుకునేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయుక్తమవుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రవికుమార్, ఉపవిద్యశాఖ అధికారి బాలాజీ, మండల విద్యాశాఖ అధికారి నాయక్, హెడ్మాస్టర్ ధనంజయలు, ఎం ఎం బిజీ చైర్మన్, డైరెక్టర్ భాస్కర్ రాజు, అశ్విని లతోపాటు రెండు మూడు తరగతుల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో స్మశానానికి దారి ఏర్పాటు.



తోట్టంబేడు, మార్చి 22,మనం న్యూస్. 40 సంవత్సరాలుగా తీరని సమస్య బొజ్జల సుధీర్ రెడ్డి గారు చొరవతో సమస్యకు పరిష్కారం లభించింది. మండలంలోని చిన్న కన్నలి గ్రామం స్మశానానికి వెళ్ళు దారిని కొందరు కొన్ని సంవత్సరాలుగా ఆక్రమించుకుని స్మశానానికి దారి లేకుండా చేయడం జరిగింది.ఈ సమస్యను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన బొజ్జల సుధీర్ రెడ్డి స్థానిక తహసిల్దార్కి క్లస్టర్ ఇంచార్జి మునిరాజా నాయుడు ని వెంటనే ఈ స్మశానానికి దారి ఏర్పాటు చేయాలని ఆదేశించడంతోశనివారం స్మశానానికి సర్పంచ్, గ్రామస్తుల ఆధ్వర్యంలో అధికారులు దారి ఏర్పాటు చేశారు.

## 25న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి పుష్పయాగం

**రేపు పుష్ప యాగానికి అంకురార్పణ**



చంద్రగిరి: మండలంలోని శ్రీనివాసమంగాపురంలో ఉన్న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మార్చి 25వ తేదీన శాస్త్రోక్తంగా పుష్పయాగం జరుగనుంది. ఇందుకోసం మార్చి 24వ తేదీ సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహిస్తారు. ఆలయంలో మార్చి 18 నుంచి 26వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం.

మార్చి 25న ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు.

శ్రీ కళ్యాణ వెంకన్న పుష్పయాగాన్ని పురస్కరించుకుని మార్చి 25న స్వర్ణపుష్పార్చన, నిత్య కల్యాణోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసి నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## సురేష్ అధ్యాపక వ్యవస్థకే తలమానికం.

**తలపా దామోదరం రెడ్డి**



శ్రీకాళహస్తి, మార్చి 22,మనం న్యూస్. 2024 వ సంవత్సరం గాను రాష్ట్రస్థాయి గురుబ్రహ్మ అవార్డు అందుకున్న సందర్భంగా కునాటి సురేష్ ని శనివారం శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యా వ్యవస్థలో సురేష్ లాంటి అధ్యాపకులు ఉండడం ఎంతో గర్వకారణం అన్నారు.కూనాటి సురేష్ మండల స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి లలో విద్యాశాఖ మంత్రులు, రాష్ట్రపతి చేతుల మీదుగా ఎన్నో అవార్డులు, పథకాలు, అందుకున్న ఘనత ఒక్క కూనాటి సురేష్ కి దక్కిందన్నారు. ఇటువంటి అధ్యాపకులు శ్రీకాళహస్తిలో పుట్టడం శ్రీకాళహస్తికే గర్వకారణమని కొనియాడారు, కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి వికృత చేష్టల్ని మానుకోవాలి: కొట్టే హేమంత్ రాయల్



తిరుపతి నగరంలో వైయస్సార్సీపి పార్టీ నాయకులు గత రోజుల నుంచి వికృత చేష్టలు చేస్తున్నారని టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో వైయస్సార్సీపి పార్టీ ఘోర అపజయాన్ని చూసిన తర్వాత తిరుపతి నగరంలో ఉన్నటువంటి ఆ పార్టీ నాయకులకు మతిభ్రమించి వికృత చేష్టలు చేస్తూ తిరుపతి నగరంలో ఉన్నటువంటి ప్రజల్ని భయాందోళనలకు గురి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తుంటే యువ పోరుతో విద్యార్థులను రాజకీయాలకు ఉపయోగిస్తున్నారని వైసీపీ ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మీద వారే యువ పోరు పేరు పెట్టి ధర్నాలు చేయడం సిగ్గుమాలిన చర్యని వారన్నారు.

మొన్నటి రోజున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి పర్యటన భాగంగా అభినయ రెడ్డి మరియు అతని అనుచరులు ముఖ్యమంత్రి గారిని అడ్డుకుంటామని ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలని హడావుడి చేశారు, దశల వారిగా మహిళలకు ఉచిత బస్సులు కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంటే మహిళల్లో విద్యార్థుల్లో కూటమి ప్రభుత్వానికి ఆదరణ పెరుగుతుంటే తిరుపతి నగరంలో అభినయ్ రెడ్డి మరియు అతని అనుచరులు పనిగట్టుకుని మరి ప్రజల్లో రాజకీయ వ్యతిరేకత పెంపొందించేలా కార్యక్రమాలు చెయ్యడం గుడ్డి చర్యగా వారు అభివర్ణించారు. అలాగే ముంతాజ్ హెూటల్ పనులను రద్దు చేస్తూ ముఖ్యమంత్రి గారు చేసిన ప్రకటన మీద కూడా రాజకీయం చేయడం దారుణమని వారు తెలిపారు. ఇకనైనా రాజకీయ నిరుద్యోగులలా కాకుండా ప్రజల కోసం వారి అవసరాల కోసం కార్యక్రమాలు నిర్వహించాలని వారు వైసీపీ నాయకులకు సలహా ఇచ్చారు.

# పూతలపట్టు నియోజకవర్గం. రహదారి ఆక్రమణ సమస్యకు పరిష్కారం దొరికేనా....

**అధికారుల కోసం ఎదురుచూసి,చూసి ఉసూరుమన్న గ్రామస్తులు....**



బంగారుపాళ్యం,మార్చ్ 22 ( మనం న్యూస్. ):బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబకుప్పం గ్రామపంచాయతీలో కొందరు ప్రైవేటు వ్యక్తులు రహదారిని ఆక్రమించి అక్రమ కంచ నిర్మించిన విషయమై గత మూడు నెలలుగా విరుపాక్షపురం గ్రామస్తులు పోరాటం చేస్తూనే ఉన్నారు. పలుమార్లు కలెక్టర్ ను కలిసినప్పటికీ ఫలితం లేకపోయింది.పత్రికలలో వరుస కథనాలు రావడంతో మండల అధికారులు ఆక్రమణదారులకు నోటీసులు అందించి అక్రమ కంచెను తొలగించాలని పలుమార్లు హెచ్చరించడం జరిగింది. అక్రమ కంచ తొలగింపునకు నోటీసులు అందజేసిన, చర్యలు తీసుకునేందుకు సిద్ధమైన ఇద్దరు గ్రామపంచాయతీ కార్యదర్శులు బదిలీ కావడంతో గ్రామస్తులకు పలు అనుమానాలు కలుగుతున్నాయి. రాజకీయ ఒత్తిడిలు అధికమైనందునే రహదారి ఆక్రమణ స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోలేకపోతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. చివరకు పిజిఆర్ఎస్ ఫిర్యాదు మేరకు శనివారం పలమనేరు ఆర్డిఓ క్షేత్ర పర్యటనకు వస్తారని తెలుపగా,ఉదయం నుంచి గ్రామస్తులు ఎదురుచూసి చూసి చివరకు రాకపోవడంతో నిరాశ చెందారు.ఇప్పటికైనా కలెక్టర్ చొరవ తీసుకొని గ్రామానికి అక్రమ కంచెను తొలగించి గ్రామానికి న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**మదనపల్లె నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా**

# అసెంబ్లీలో సమస్యల ప్రస్తావన



**వక్ఫ్ ఆస్తులపై అసంబ్లీలో ప్రత్యేకంగా చర్చ**

**ఎమ్మెల్యే షాజహాన్ బాషా**

మదనపల్లి, మార్చి 22, మనం న్యూస్: మదనపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి ధ్యేయంగా పలు సమస్యలను అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లి చర్చించడం జరిగిందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు.

మదనపల్లె లో శనివారం ఉదయం ఎమ్మెల్యే షాజహాన్ బాషా తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు .

అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత మదనపల్లె కు విచ్చేసిన ఎమ్మెల్యే అసెంబ్లీ లో చర్చించిన పలు అంశాలను తెలియజేశారు,నేను మదనపల్లె నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా అసెంబ్లీలో మాట్లాడానన్నారు, పలు అంశాలను స్పీకర్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు గార్ల దృష్టి కి మదనపల్లె అభివృద్ధి కి సంబంధించిన అన్ని ప్రతిపాదనలు వారి ముందు ఉంచాను,వారు సానుకూలంగా స్పందించారు,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ ఆస్తులు , దేవాదాయశాఖ ఆస్తులకు సంబంధించిన విషయాలను చర్చించమని మంత్రి లోకేష్ బాబు సూచించారు, వక్ఫ్ బోర్డు ఆస్తులపై అసెంబ్లీలో నా చర్చలు విన్న స్పీకర్ వెంటనే రూలింగ్ ఇచ్చారు, సంబంధిత శాఖల మంత్రి , మైనారిటీ శాసనసభ్యులు, అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు, త్వరలో వక్ఫ్ బోర్డు ఆస్తులపై ప్రత్యేక చట్టం వస్తుందన్నారు, ఈ చట్టం ప్రకారం ఎవరైనా వక్ఫ్ ఆస్తులు గానీ లేక దేవాదాయశాఖ ఆస్తులు గానీ ఆక్రమించి నా , అక్రమంగా ప్రవేశించినా పీడీ యాక్ట్ నమోదుచేసి శిక్షిస్తారని ఎమ్మెల్యే తెలిపారు, అలాగే ఘన చరిత్ర కలిగిన మదనపల్లె లోని జామియా మజీద్ కు, మడికయ్యల శివాలయానికి టిప్పుసుల్తాన్ భూములు కేటాయించారు, మదనపల్లె లో రోడ్లు అభివృద్ధి కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 10 కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నారు,ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు,ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అతి పెద్దదైన మూడవ ఆసుపత్రి మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి, రోజుకు 12 వందల నుండి 13 వందల వరకూ ఔట్ పేషెంట్ లు వస్తుంటారు, దీని అభివృద్ధి కి ప్రతిపాదనలు చేశామన్నారు, బీటీ కాలేజీ ని విశ్వవిద్యాలయం చేయుటకు, తాగునీటి అవసరాల కోసం హంద్రీనీవా కాలువ నుండి నీళ్ళు తీసుకొని రానున్నట్లు చెప్పారు, మదనపల్లె నియోజకవర్గం ప్రజల కోసం నిరంతరం నేను అందుబాటులో ఉన్నాను, వారి సమస్యలు పరిష్కారమే నా ధ్యేయం, మదనపల్లె లో ఎన్డీయే కూటమి గెలుపు సహకరించిన ప్రతి కార్యకర్త కు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు.

# రెండో రోజుతో ముగిసిన సమైక్యతాసదస్సు




పలమనేరు మార్చి 22 మనం న్యూస్: భాగవతము, భక్తి, తాత్త్వికత, సామాజికత అనే అంశంపై, పలమనేరు ఎస్ వి సి ఆర్ డిగ్రీ కాలేజ్ నందు, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి వారి సంయుక్త ఆధ్వర్యంలో, ఈ సదస్సు నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఇందులో భాగంగా, రెండవ రోజు సమాపన ఉత్సవానికి, యోగివేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖ నుండి విచ్చేసిన ఆచార్యులు, ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...పోతన లాంటి గొప్ప కవి తెలుగు గడ్డపై పుట్టడం తెలుగు ప్రజల అదృష్టం అని, తెలిపారు. మనిషికి సత్యం, దయ గుణాలు చాలా అవసరం అని తెలిపారు. స్వర్గ ,నరకాలు లేవని, అవి కేవలం మనిషిలో ఉంటాయని తెలియజేశారు. నేను, నువ్వు అనే భావాలను విడిచి పెట్టినప్పుడు మాత్రమే ,జీవితం ఉన్నతంగా ఉంటుందని, ఈ భేద భావాల గురించి విపులంగా తెలుసుకోవాలంటే, పోతన భాగవతం చదవాలని, తెలిపారు. 555 బ్రహ్మ సూత్రాలు భాగవతంలో ఉన్నాయని, వాటిని చదవాలని తెలిపారు. ప్రశ్నించే స్వభావం, ధిక్కరించే స్వభావాన్ని ప్రహ్లాదుడి నుండి నేర్చుకోవచ్చు అని, తెలియజేశారు. అట్లాగే, భాగవతంలోని, వైరి భక్తులను గురించి తెలియజేశారు. మనిషికి ఓర్పు చాలా అవసరమని, త్రికరణశుద్ధిగా, భక్తి పూర్వకంగా దేవుని ప్రార్థిస్తూ...ఉండాలని తెలియజేశారు. జన్మకు అర్థం,పరమార్థాలను గురించి భాగవతం చదివితే అర్థమవుతుందని తెలిపారు. యజ్ఞం అంటే ప్రతిఫలం ఆశించకుండా చేసే ఓ మహత్కార్యమని, అలాంటి యజ్ఞాల గురించి భాగవతంలో ఉన్నాయని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం వెంకటేషులు మాట్లాడుతూ....వైరుధ్యాలు లేని సమాజం ఉండదు. అలాంటి వైరుధ్యాలను సాహిత్యం చిత్రీకరిస్తుందని తెలిపారు. అలాగే విశిష్ట అతిథి మాట్లాడుతూ.... కాలానుగుణంగా సాహిత్యం పుడుతుందని ,భాగవతంలో గొప్ప రాజనీతిజ్ఞత, పరిపాలన దక్షులు ఉన్నారని, చరిత్ర చెబుతుందని తెలిపారు.

సంచాలకులు డాక్టర్ ఈ వాసు మాట్లాడుతూ ....భారత, రామాయణ ,భాగవతాలను పాశ్చాత్య దేశాలు చదువుకుంటూ అనుసరించే ప్రయత్నం చేస్తున్నాయని తెలిపారు. ఈ సదస్సులో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై 24 నుంచి ఆందోళన

**సిఐటియు నాయకులు**




తిరుపతి ప్రెస్ క్లబ్ మార్చ్ 22 మనం న్యూస్. : విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24వ తేదీ సోమవారం నుంచి నిరవధిక రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్టు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె కుమార్, పర్మినెంట్ ఉద్యోగుల సంఘం నాయకులు శివప్రసాద్ లు ప్రకటించారు. శనివారం నాటి ఉదయం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో నేతలు ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్నా కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. దశాబ్ద కాలంగా విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజేషన్ చేయకుండా వేధిస్తున్నారని , తెలంగాణ తరహాలో డైరెక్ట్ పేమెంట్ ఇవ్వాలని కోరినా పట్టించుకోవడంలేదని తీవ్రస్థాయిలో విమర్శించారు. 2022 పి.ఆర్.సి అరియర్స్ ను 15 సంవత్సరాలుగా వాచ్ అండ్ వార్డులుగా పనిచేసి షిఫ్ట్ ఆపరేటర్లుగా ఉద్యోగోన్నతిని పొందిన వారికి రావలసిన వేతనాలు ఇవ్వకపోవడం, 10 సంవత్సరాల సర్వీసున్న వారికి ఇన్సెంటివ్ ఇవ్వాలని కోరుతూ ఈ ఆందోళనలు కొనసాగుతాయని ప్రకటించారు. జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబు నాయుడు ప్రభుత్వాల వల్ల కాంట్రాక్ట్ కార్మికులకు ఒరిగిందేమీ లేదని ఆరోపించారు.

నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి కార్మికులు అల్లాడిపోతుంటే వేతనాలు పెంచకుండా కూటమి ప్రభుత్వం వేడుక చూస్తుండటం దారుణమని అన్నారు. పై సమస్యల పరిష్కారం కై చేపట్టబోతున్న నిరాహార దీక్షలు తరువాతి ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు ప్రకటించారు. సమస్య తీవ్రత పెరగకముందే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కారం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# స్ప్రౌట్ వ్యాలీ స్కూల్ నిర్వహించే టాలెంట్ టెస్ట్ పరీక్షను అడ్డుకుంటాం

**ఏఐఎస్బి, పిడిఎస్యు, పీఎస్యు.**



కడప నగరంలోని బిల్డప్ సర్కిల్ వద్ద గల స్ప్రౌట్ వ్యాలీ స్కూల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించనున్న టాలెంట్ టెస్ట్ ని అడ్డుకుంటామని అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏఐఎస్బి) రాష్ట్ర కార్యదర్శి జాల జయవర్ధన్, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకన్న, ప్రోగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారాయుడు తెలిపారు.

శనివారం డిఈఓ కార్యాలంలో ఏ.డి మునీర్ ఖాన్ ని కలిసి స్ప్రౌట్ వ్యాలీ స్కూల్ నిర్వహించనున్న టాలెంట్ టెస్ట్ ను అడ్డుకోవాలని వారు పిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కడప నగరంలోని బిల్డప్ సర్కిల్ వద్దగల స్ప్రౌట్ వ్యాలి స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకముగా అడ్మిషన్స్ కోసం విద్యార్థులకు స్కాలర్షిప్ టెస్ట్ పేరుతో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అడ్మిషన్స్ కోసం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్న స్ప్రౌట్ వ్యాలి స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రేపు నిర్వహించానున్న పరీక్షను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.



## వాల్మీకి సంఘం వారిచే ఎల్. భాస్కర్ కు సత్కారం

పలమనేరు మార్చి 22 మనం న్యూస్: పలమనేర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎల్.భాస్కర్ ను, పలమనేరులో వారి ఆఫీస్ నందు, వాల్మీకి సంఘం నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టాలని, కాలేజీ రోజుల్లోనే, వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి లో భాగస్వాముడై, అనేక కార్యక్రమాలు చేశారని, ఆంధ్రప్రదేశ్ లోనే గాక, తెలంగాణ, తమిళనాడు ఢిల్లీ, హైదరాబాద్ లాంటి ప్రాంతాల్లో విఆర్పిఎస్ గొంతుకు వినిపించారని, ఆనాటి రక్షణ మంత్రి భూటాసింగును కూడా మీటింగ్ కు పిలిచి, ఆయన ముందు తమ గొంతుక వినిపించాడని, చాలా మంది ఉన్న పలమనేర్ బార్ అసోసియేషన్ లో, ఎల్.భాస్కర్ ను, ఈ పదవి వరించడం వెనుక ఆయన కృషి, సామరస్య ధోరణి, కలుపుగోలుతనం ఉండబట్టే ,ఈరోజు ఈ పదవి వచ్చిందని, ఈ సందర్భంగా వాల్మీకి సంఘ నాయకులు ఆయనను ప్రశంసలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా ఎల్ భాస్కర్ మాట్లాడుతూ...నాపై ఇంత అభిమానం చూపిస్తున్న వారందరికీ ధన్యవాదాలు చెబుతున్నానని, నా శక్తివంచన లేకుండా బార్ అసోసియేషన్ అభివృద్ధితోపాటు, సేవా కార్యక్రమాల్లో ముందు ఉంటానని ఈ సందర్భంగా ఎల్. భాస్కర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ నాయకులు %ఎ్రూా% రాష్ట్ర ఉపాధ్యక్షులు అద్దాల నాగరాజు, మాజీ సర్పంచులు ఓ. గంగప్ప, చలపతి, డాక్టర్ సుబ్రహ్మణ్యం, మాడి శంకరప్ప, పొట్టగానిపల్లి నగేష్, ముత్తుకూరు సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ టీచర్ రెడ్డెప్ప, ముదరంపల్లి గణపతి, గంగవరం బాలాజీ, దామోదర్, మార్జెపల్లి రెడ్డెప్ప, టి. ఎన్. బాలాజీ, రొంటకుంట్ల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు, ఎల్లుండు విద్యుత్ సమస్యల పరిష్కారానికి రైతులతో ముఖాముఖి కార్యక్రమం: ఏ ఈ వి. గిరి



రామచంద్రపురం: మండలంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి రైతులతో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులచే విద్యుత్ సబ్స్టేషన్ల వద్ద ముఖాముఖి కార్యక్రమం ( విద్యుత్ సదస్సులు ) నిర్వహించనున్నట్లు రామచంద్రాపురం ఎస్పీడీసీఎల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి గిరి తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సోమవారం ఉదయం 9 గంటలకు కుప్పం బాదూరు , సాయంత్రం నాలుగు గంటలకు నెత్తుకుప్పం, సబ్స్టేషన్లలో విద్యుత్ సమస్యలపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆశీర్వాదం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకరయ్య ల ఆధ్వర్యంలో విద్యుత్ సదస్సు నిర్వహిస్తామన్నారు మంగళవారం ఉదయం 9 గంటలకు వెంకటరామాపురం , సాయంత్రం 4 గంటలకు నడవలూరు సబ్ స్టేషన్ల వద్ద విద్యుత్ సదస్సు నిర్వహిస్తామన్నారు. రైతులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఏవైనా విద్యుత్ సమస్యలు ఉంటే ఈ సదస్సులలో అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ ముఖాముఖి కార్యక్రమానికి శాఖ అధికారులు అందరూ తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## రైతులు ఉపాధి హామీ పథకంలో ఫారం పాండు పనులను సద్వినియోగం చేసుకోవాలి: అశోక్ రెడ్డి.

పీలేరు మార్చి 22 మనం న్యూస్: పీలేరు మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణఉపాధిహామీపథకం కింద42 ఫారంపాండు పనులను ప్రారంభించడమైనదని పీలేరు మండలం నందు 250 ఫారంపాండుపనులు జూన్ నెల చివరి నాటికి పూర్తి చేయవలసి ఉండగా మార్చి 22 నాటికి మొత్తము162 పారం పాండుపనులు జరుగుతున్నవని ప్రతిరైతు తన పొలంలో పారంపాండు పనిచేసుకొని నీటి సంరక్షణ చేసుకోవాలని ఆర్థిక అభివృద్ధి చెందాలని ఏపీవో రైతులను కోరారు.

## కారు ఢీకొని ద్విచక్ర వాహన లో వెళుతున్న వ్యక్తి మృతి

గుడిపాల.. మార్చి 21 మనం న్యూస్ , మండలంలోని చిత్తూరు చెన్నై జాతీయ రహదారి గట్రాళ్ల మిట్ట వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది ఎస్సై రామ్మోహన్ తెలిపిన వివరాల మేరకు చెన్నై వైపు నుండి చిత్తూరు వైపుకు వెళుతున్న టయోటా కారు గుడిపాల నుండి చెన్నై వైపుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని మండలంలోని గట్రాళ్ల మిట్ట బస్టాప్ వద్ద కారు అతివేగం కారణంగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న శేఖర్ సర్గునేషన్ ఇద్దరు తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించగా తలకు తీవ్రంగా గాయపడిన సర్గొనేషన్(58) మృతి చెందినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు ఈ సందర్భంగా సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఆయన తెలిపారు.

## ప్రపంచంలోనే నాకు అత్యంత ఇష్టమైన స్థలం తిరుమల క్షేత్రం

**పుట్టిన రోజు సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న**

**ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్**



తిరుమల,మార్చి 22,మనం న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ తన పుట్టిన రోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలసి శనివారం ఉదయం స్వామివారి నైవేద్య విరామ సమయం అనంతరం శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు దర్శనం అనంతరం రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా టీటీడీ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. దర్శనం అనంతరం ఆలయం వెలుపల తనను కలిసిన పత్రికా ప్రతినిధులతో నైనా జైస్వాల్ మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి తిరుమలకు వచ్చానని పుట్టినరోజు సందర్భంగా శ్రీవారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రపంచంలోనే నాకు ఎంతో అత్యంత ఇష్టమైన స్థలం కలియుగ దైవం కొలువై ఉన్నటువంటి తిరుమల క్షేత్రం అని అన్నారు. ఎందుకంటే ప్రతిసారి తిరుమలకు వచ్చి స్వామి వారిని దర్శించుకోవడం వలన నాకు కొండంత ధైర్యం వస్తుందని అన్నారు. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులందరూ కూడా చాలా అదృష్టవంతులని స్వామివారిని దర్శించుకుంటే అంధకార బంధురమైన కలియుగమున గతి తప్పిన మానవ జన్మనికి సూర్యుని వెలుగు లాంటిది ఈ తిరుమల క్షేత్రంలో శ్రీవారిని దర్శించుకోవడం అని నేను మనస్ఫూర్తిగా చెప్పగలనని అన్నారు.

ప్రస్తుతానికి యూరప్ దేశంలో జరిగే స్లో వేనియా ఓపెన్ గురించి కసరత్తు చేస్తున్నానని అక్కడ కూడా స్వామివారి ఆశీస్సులతో మీ అందరి అభిమానంతో మంచి ఆట తీరు కనబరుస్తానని అన్నారు.

## మార్చి 30న శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఉగాది ఆస్థానం



మార్చి 27న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి(టీటీడి),మార్చి22,మనం న్యూస్: తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో మార్చి 30న ఉగాది పర్వదినం సందర్భంగా ఆస్థానం జరుగనుంది. ఇందులో భాగంగా సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన నిర్వహిస్తారు. సాయంత్రం 4.30 నుండి 6 గంటల వరకు పంచాంగ శ్రవణం, ఉగాది ఆస్థానం జరుగనుంది. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో మార్చి 27వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. మార్చి 30న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా గురువారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 7 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను ఉదయం 9.30 గంటల నుండి దర్శనానికి అనుమతిస్తారు.